## క్లుప్తంగా

### చిల్పూరు ఆలయంలో వారకల్యాణం



చిల్పూరు: బుగులు వేంకటేశ్వరస్వామి సన్నిధిలో శనివారం వారకల్యాణం వైభవంగా నిర్వహించారు. ఉదయం అర్చకులు రవీందర్ శర్మ, రంగాచార్యులు, కృష్ణమాచార్యులు కల్యాణం నిర్వహించారు. కార్యక్రమంలో ఈఓ లక్ష్మీప్రసన్న, చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు–కిరణ్మయి, జూనియర్ అసిస్టెంట్ కుర్రెంల మోహన్, ధర్మకర్తలు గణగోని రమేష్, చల్లా వెంకటరమణాదేవి, తాళ్లపల్లి బుచ్చయ్య, రత్నాకర్‌రెడ్డి, నారాయణరెడ్డి వీరన్న, మల్లికార్జున్, హరిశంకర్, కృష్ణ, వసంత పాల్గొన్నారు.

### రాష్ట్రస్థాయి పోటీలకు శ్రీహరిణి ఎంపిక



కొడకండ్ల: మండలకేంద్రంలోని టీజీఆర్‌ఎస్ జేసీలో ఇంటర్మీడియట్ ద్వితీయ సంవత్సరం చదువుతున్న బక్కెర శ్రీహరిణి రాష్ట్రస్థాయి కరాటే పోటీలకు ఎంపికై ంది. ములుగులో జరిగిన అండర్ –17 ఎస్‌జీఎఫ్ జిల్లా స్థాయి పోటీల్లో ప్రతిభ కనబరిచి గోల్డ్ మెడల్ సాధించింది. పెద్దపల్లిలో జరిగే రాష్ట్రస్థాయి పోటీలకు ఆమె ఎంపిక కావడంతో ప్రిన్సిపాల్ తమ్మి దిలీప్‌కుమార్ శనివారం అభినందించారు.

### లావణ్యకు అభినందన



రఘునాథపల్లి: మండలంలోని వెల్ది గ్రామానికి చెందిన నీరటి పద్మావతి–బాలరాజుల కుమార్తె లావణ్య ఇటీవల ఉస్మానియా యూనివర్సిటీ నుంచి కంప్యూటర్ సైన్స్ అండ్ ఇంజనీరింగ్ విభాగంలో డాక్టరేట్ పట్టా పొందగా శనివారం పలువురు అభినందించారు.

### నేడు ఆర్‌ఎస్‌ఎస్ శతజయంతి ఉత్సవాలు

స్టేషన్‌ఘన్‌పూర్: ఆర్‌ఎస్‌ఎస్ శత జయంతి ఉత్సవాలను ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలో ఆదివారం ఘనంగా నిర్వహించనున్నట్లు కార్యక్రమ నిర్వహణ ఖండ కార్యవాహ శాగ సురేష్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. ఉత్సవాలను పురస్కరించుకుని మున్సిపాలిటీ పరిధిలోని శివునిపల్లి శివాలయం నుంచి స్టేషన్ ఘన్‌పూర్ బస్టాండ్ వరకు రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ చే రూట్‌మార్చ్ నిర్వహించనున్నట్లు తెలిపారు. హిందూ సమాజంలో జాగృతిని కల్పిస్తూ స్ఫూర్తిని నింపడానికి రాష్ట్రీయ స్వయం సేవకసంఘ్ ఆధ్వర్యంలో రూట్‌మార్చ్ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

### విద్యార్థులు ఉన్నత శిఖరాలను చేరుకోవాలి



జఫర్‌గఢ్: విద్యార్థులు చక్కగా చదువుకొని ఉన్నత శిఖరాలను చేరుకోవాలని మోటివేటర్స్ దివ్య, రాజశేఖర్ సూచించారు. మండలంలోని కూనూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పలు అంశాలపై విద్యార్థులకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పాఠశాల పూర్వ విద్యార్థులు మోటివేటర్స్ దివ్య, రాజశేఖర్ వివిధ అంశాలపై విద్యార్థులకు అవగాహన కల్పించడంతో పాటు వారిని చైతన్యపర్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాల స్థాయి నుంచే విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. చదువు ద్వారా అన్ని సాధించవచ్చునన్నారు. కార్యక్రమంలో పాఠశాల హెచ్‌ఎం ఎండీ పర్వేజ్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జనగామ: వరంగల్–హైదరాబాద్ రోడ్డుపై..



జనగామ: బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో నిరసన



జనగామ: బీజేపీ ఆధ్వర్యంలో..



జనగామ: సీపీఎం, సీపీఐ ఆధ్వర్యంలో



# బీసీ బంద్ విజయవంతం

బీసీ జేఏసీ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన బంద్ జిల్లాలో సంపూర్ణమైంది. బీసీ రిజర్వేషన్‌పై ప్రభుత్వాలు అనుసరిస్తున్న విధానాలు, కోర్టు తీర్పు నేపథ్యంలో బీసీ జేఏసీ బంద్‌కు పిలుపునిచ్చింది. కాగా, వివిధ రాజకీయ పార్టీలు, ప్రజాసంఘాలు, విద్యార్థి సంఘాలు బంద్‌కు మద్దతు ప్రకటించాయి. బంద్ నేపథ్యంలో జిల్లా వ్యాప్తంగా పలు కార్యాలయాలు, విద్యాసంస్థలు మూతపడ్డాయి. వివిధ ప్రాంతాలకు వెళ్లే ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కొన్నారు.

– సాక్షి నెట్‌వర్క్



స్టేషన్‌ఘన్‌పూర్: బంద్‌తో నిర్మానుష్యంగా ఉన్న బస్టాండ్



చిల్పూరులో..



స్టేషన్‌ఘన్‌పూర్: అఖిలపక్ష పార్టీల నాయకులు



తరిగొప్పుల బంద్‌కు మద్దతు తెలుపుతున్న బీసీ సంఘాల నాయకులు



దేవరుప్పుల జూనియర్ కళాశాలలో..



పాలకుర్తి టౌన్: మాట్లాడుతున్న సత్యనారాయణ



జనగామ: కాంగ్రెస్, బీఆర్‌ఎస్ నాయకుల మధ్య స్వల్ప ఉద్రిక్తత



కొడకండ్ల: విద్యాసంస్థను బంద్ చేస్తున్న ఎన్‌ఎస్‌యూఐ నాయకులు



రఘునాథపల్లిలో రహదారిపై బైఠాయించిన గ్రంథాలయ సంస్థ చైర్మన్ రాంబాబు



స్టేషన్‌ఘన్‌పూర్: నినాదాలు చేస్తున్న నాయకులు



లింగాలఘణపురం: మండల కేంద్రంలో..



నర్మెటలో నిరసన తెలుపుతున్న నాయకులు



బచ్చన్నపేటలో నిరసన తెలుపుతున్న నాయకులు



జఫర్‌గఢ్: బంద్‌లో పాల్గొన్న నాయకులు



జఫర్‌గఢ్‌లో..

### బాధిత కుటుంబాలకు చేయూత



తాటికొండలో బియ్యం అందజేస్తున్న బాలరాజు

స్టేషన్‌ఘన్‌పూర్: మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన పండుగ రాజు, తెల్జురి ఎల్లమ్మ ఇటీవల మృతిచెందగా బాధిత కుటుంబాలను బీఆర్‌ఎస్ పార్టీ రాష్ట్ర నాయకుడు అక్కినపెల్లి బాలరాజు శనివారం పరామర్శించారు. ఒక్కొక్కరి కుటుంబానికి 50 కిలోల చొప్పున బియ్యం అందించారు. కార్యక్రమంలో ఎ.భిక్షపతి, మేకల మల్లేష్, ఎడమ కట్టమల్లు, మొండయ్య, మనోహర్, కుమార్ తదితరులు పాల్గొన్నారు. ఘన్‌పూర్ డివిజన్ కేంద్రంలోని ఎస్సీ కాలనీకి చెందిన చింత వెంకటయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందగా కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకుడు ఇల్లందుల రాజనారాయణ శనివారం బాధిత కుటుంబాన్ని పరామర్శించి 50 కిలోల బియ్యాన్ని అందించారు. కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ దయాకర్, నాయకులు నాగయ్య, రమేష్, తిరుపతి, శ్రీను, జగదీష్, చిరంజీవి తదితరులు పాల్గొన్నారు.

### ఆర్థిక సాయం

బచ్చన్నపేట: కొన్నె గ్రామానికి చెందిన చెక్క కవిత–శ్రీనివాస్ దంపతుల కూతురు సంతు వివాహం నవీన్‌తో శనివారం జరిపించారు. కాగా, సామాజిక సేవా కార్యకర్త కోడూరు శివకుమార్ గౌడ్ వధూవరులను ఆశీర్వదించి రూ.5 వేలు అందించారు. ఆయన వెంట నాగపురి భిక్షపతి, తేలు శ్రీనివాస్, పిట్టల రాజు, పసుల శ్రీనివాస్, కిష్టయ్య, వెంకటేశం, రమేష్, మహేష్, రాములు తదితరులు పాల్గొన్నారు.

### బైక్‌ను ఢీకొట్టిన కారు

- ఒకరికి తీవ్ర గాయాలు

స్టేషన్‌ఘన్‌పూర్: కారు బైక్‌ను ఢీకొట్టిన ప్రమాదంలో మండలంలోని తాటికొండ గ్రామానికి చెందిన మన్యాల మహేందర్‌కు తీవ్ర గాయాలైన సంఘటన శనివారం జరిగింది. వివరాలిలా ఉన్నాయి. తాటికొండకు చెందిన మహేందర్ వ్యక్తిగత పనులపై స్టేషన్‌ఘన్‌పూకు వచ్చి తిరిగి బైక్‌పై తాటికొండకు వెళ్తున్నాడు. ఈ క్రమంలో హైదరాబాద్ నుంచి వరంగల్ వైపు వెళ్తున్న కారు ఘన్‌పూర్ శివారు తాటికొండ క్రాస్ రోడ్డు వద్ద జాతీయ రహదారిపై బైక్‌ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో మహేందర్ రోడ్డుపై పడడంతో తలకు తీవ్ర గాయాలయ్యాయి. గమనించిన స్థానికులు వెంటనే 108 అంబులెన్స్‌కు సమాచారం అందించారు. స్పందించిన 108 సిబ్బంది హరికృష్ణ, రాజన్న సంఘటనా స్థలానికి చేరుకుని క్షతగాత్రుడికి ప్రథమ చికిత్స అందిస్తూ వరంగల్ ఎంజీఎం ఆస్పత్రికి తరలించారు.

## నాయీ బ్రాహ్మణులు అన్ని రంగాల్లో రాణించాలి

పాలకుర్తి టౌన్: నాయీ బ్రాహ్మణుల కుల దైవమైన ధన్వంతరి స్వామి స్ఫూర్తితో అన్ని రంగాల్లో రాణించాలని మండల నాయీ బ్రాహ్మణ సంఘం మండల అధ్యక్షుడు గొల్లపెల్లి సోమశేఖర్ అన్నారు. మండల కేంద్రంలో శ్రీధన్వంతరి పరివార్ జయంతి సందర్భంగా శ్రీసోమేశ్వర లక్ష్మీనర్సింహస్వామి ఆలయ ఈఓ సల్వాది మోహన్‌బాబు ధన్వంతరి పరివార్ క్యాలెండర్ అవిష్కరించారు. అనంతరం ధన్వంతరి పరివార్ చిత్రపటానికి పాలాభిషేకం నిర్వహించారు. కార్యక్రమంలో ఆలయ అర్చకులు, డీవీఆర్ శర్మ, అనిల్‌కుమార్, సూపరింటెండెంట్ కొత్తపల్లి వెంకటయ్య, నాయీబ్రాహ్మణ సంఘం నాయకులు ముక్కెర సోమయ్య, జంపాల సోమేశ్వర్, కృష్ణమూర్తి, కృష్ణ, గొల్లపెల్లి రాజశేఖర్, గణేష్, జంపాల శ్రీనివాస్, అన్నందాస్ హరిష్, జంపాల సోమనర్సయ్య, అంజనేయులు, అశోక్, అంజయ్య, నర్సయ్య, సురేష్, సందిప్, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.



క్యాలెండర్ ఆవిష్కరిస్తున్న ఈఓ, అర్చకులు

## పంచాయతీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదు

- బత్తిని వెంకన్నగౌడ్

దేవరుప్పుల : గ్రామీణ ప్రాంతాల్లో చాలీచాలనీ వేతనాలతో విధులు నిర్వర్తించే గ్రామ పంచాయతీ కార్మికులపై ప్రభుత్వ నిర్లక్ష్యం తగదని తెలంగాణ గ్రామ పంచాయతీ ఎంప్లాయీస్ అండ్ వర్కర్స్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు బత్తిని వెంకన్నగౌడ్ విమర్శించారు. శనివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. కార్మికుల సమస్యల సాధన కోసం ఉద్యమ కార్యచరణ చేపట్టేందుకు దోహదపడే టీజీపీఈడబ్ల్యూయూ 3వ మహాసభను నేడు సింగరాజుపల్లిలో నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. ఈ సభలో జీపీ ఉద్యోగుల సమస్యలు, వేతన సవరణలు, శాశ్వతీకరణ, భద్రతా చర్యలు, ఉద్యోగ హక్కుల పరిరక్షణపై అవగాహన ఉంటుందన్నారు. సమావేశంలో మండల శాఖ అధ్యక్షుడు సంగి కరుణాకర్, మండల ప్రధాన కార్యదర్శి ఎడవెల్లి వెంకటరెడ్డి, మండల ఉపాధ్యక్షులు గానగాని ఉప్పలయ్య, ఐలయ్య పాల్గొన్నారు.

## కమ్యూనిస్టు పార్టీల దిష్టిబొమ్మ దహనం

జఫర్‌గఢ్: మోదీ దిష్టిబొమ్మ దహనం చేయడాన్ని నిరసిస్తూ మండల కేంద్రంలో బీజేపీ నాయకులు, కార్యకర్తలు కమ్యూనిస్టు పార్టీల దిష్టిబొమ్మను శనివారం దహనం చేశారు. అనంతరం మోదీ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా పార్టీ మండల అధ్యక్షుడు కోరుకొప్పుల నగేష్‌గౌడ్ మాట్లాడుతూ.. బీసీ సామాజిక వర్గాలకు చెందిన వారికి బీజేపీ అనేక అవకాశాలు కల్పించడంతోపాటు అన్ని రంగాల్లో అధిక ప్రాధాన్యత ఇస్తున్నట్లు తెలిపారు. అలాంటిది కమ్యూనిస్టు పార్టీలు మోదీ దిష్టిబొమ్మను దహనం చేయడం దారుణమన్నారు. కార్యక్రమంలో నాయకులు ఎదులాపురం మదన్‌మోహన్, గడ్డం రాజుగౌడ్, గోదారి సాయిరాం, సింగారపు రమేష్, లింగయాదవ్, యాదగిరిగౌడ్, దుద్దుల చంద్రమౌళిగౌడ్, లింగమూర్తి, శ్రీనివాస్, హరికృష్ణ పాల్గొన్నారు.



దిష్టిబొమ్మ దహనం చేస్తున్న బీజేపీ నాయకులు

# పక్కాగా పంటల సాగు వివరాలు

- క్షేత్రస్థాయిలో వ్యవసాయాధికారుల పరిశీలన
- డిజిటల్ క్రాప్ సర్వేతో లబ్ధి
- రైతులకు చేకూరనున్న ప్రయోజనాలు

చిల్పూరు: పంటల సాగు లెక్క పక్కాగా ఉండేలా ఖరీఫ్‌లో మండలంలో రైతులు సాగు చేసిన పంటల వివరాల సేకరణలో వ్యవసాయ శాఖ అధికారులు నిమగ్నమయ్యారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు వ్యవసాయ శాఖ విస్తరణాధికారులు క్షేత్రస్థాయిలో పర్యటిస్తూ డిజిటల్ క్రాప్ సర్వే చేస్తున్నారు. ప్రభుత్వ ఆదేశాల మేరకు ఈనెల 25 వరకు సర్వే నిర్వహించనున్నారు.

**17 పంచాయతీలు–4 క్లస్టర్లు**

మండలంలో 17 గ్రామ పంచాయతీలుండగా 4 క్లస్టర్లను ఏర్పాటు చేశారు. ఒక్కో క్లస్టర్ కింద 3 రెవెన్యూ గ్రామాలను తీసుకున్నారు. నలుగురు వ్యవసాయ విస్తరణ అధికారులు పంటలను పరిశీలించి వివరాలను ఆన్‌లైన్‌లో నమోదు చేస్తారు.



పంటల వివరాలు సేకరిస్తున్న ఏఈఓ (ఫైల్)

**ప్రత్యేక యాప్‌లో..**

గత బీఆర్‌ఎస్ ప్రభుత్వంలో తొలుత పంటల సాగు విస్తీర్ణం వివరాలు సేకరించి ఆతర్వాత ట్యాబ్‌లలో నమోదు చేసేవారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో అందుకు భిన్నంగా క్షేత్రస్థాయిలో ఏఈఓలు పంటల విస్తీర్ణాన్ని పరిశీలించిన తర్వాతే ప్రత్యేకంగా రూపొందించిన యాప్‌లో నమోదు చేస్తారు.

**పూర్తి వివరాల సేకరణ..**

క్రాప్ బుకింగ్ ప్రక్రియలో రైతు పేరు, సర్వే నంబర్, బ్యాంక్ ఖాతా నంబర్, పట్టాదారు పాస్‌బుక్ ఫోన్ నంబర్‌తో పాటు ఏఏ పంటలు ఎంత మేర సాగు చేవారనే వివరాలను రికార్డు చేస్తారు. ఈ విధానంలో ఎలాంటి పొరపాట్లకు ఆస్కారం లేకుండా చేపడుతున్నారు. వరి 22,345 ఎకరాలు, పత్తి 3,429, మొక్క జొన్న 856, ఇతర పంటలు 1256 ఎకరాల్లో సాగులో ఉన్నాయి.

**ఎస్‌ఎంఎస్ ద్వారా వివరాలు**



క్లస్టర్లలో సాగవుతున్న పంటల నమోదు చేశాక రైతులకు ఎస్‌ఎంఎస్ ద్వారా వివరాలను పంపిస్తాం. వరి నమోదు చేస్తున్నపుడు అందులో రకాలు తప్పనిసరిగా రైతులు తెలపాల్సి ఉంటుంది. పంటల నమోదు పూర్తి అయ్యాక గ్రామ పంచాయతీల్లో వివరాలను ప్రదర్శిస్తాం.

– వినయ్, ఏఈఓ

**సర్వేతో రైతులకు మేలు**



సీజన్‌లో భాగంగా సాగు చేసిన పంటల వివరాలను నమోదు చేసేందుకు డిజిటల్ క్రాప్ సర్వే నిర్వహిస్తున్నాం. మండలంలోని ఆయా గ్రామాల్లో ఏఈఓలు క్రాప్ బుకింగ్ సర్వే చేస్తున్నారు. దీంతో రైతులకు మేలు చేకూరుతుంది.

– నజీరుద్దీన్, వ్యవసాయాధికారి

## పర్యావరణంపై అవగాహన పెంచుకోవాలి



ఎగ్జిబిషన్‌లో పాల్గొన్న అధ్యాపకులు

జనగామ రూరల్: పర్యావరణం, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలపై విద్యార్థులు అవగాహన పెంచుకోవాలని ఏబీవీ ప్రిన్సిపాల్ డాక్టర్ శ్రీనివాస్, ఎన్‌జీసీ(నేషనల్ గ్రీన్ కోర్) జిల్లా కోఆర్డినేటర్ కరుణాకర్ అన్నారు. జిల్లా కేంద్రంలోని ఏబీవీ డిగ్రీ కళాశాలలో ఎగ్జిబిషన్ కమ్ సేల్ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో పర్యావరణ అనుకూల ఉత్పత్తులు, ఆరోగ్యకరమైన ఆహార పదార్థాలను పదర్శన నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ.. పర్యావరణాన్ని కాపాడడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నాయన్నారు. కళాశాల వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ భవాని, డి లక్ష్మి, అనురాధ, ధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.



# దీపావళి వెలుగులు

- ఆనందం, జాగ్రత్తల సమ్మేళనం
- జోరుగా టపాసులు, మట్టి దీపంతల అమ్మకాలు
- పట్టణంలో పెరిగిన ట్రాఫిక్

జనగామ: దీపావళి వెలుగుల పండుగ. ఆనందం, సంప్రదాయాల మేళవింపు. ప్రతీ సంవత్సరం కార్తీక మాసంలో వచ్చే దీపావళి, చిన్నారులకు మాత్రమే కాకుండా పెద్దలకు కూడా సంతోషం, ఉత్సాహాన్ని నింపుతుంది. పండగ సమయంలో వీధులు, ఇళ్లు, మందిరాలు అందమైన దీపాల వెలుగులతో అలంకరించబడి ఆకర్షణీయంగా మారుతాయి. పండుగ సందర్భంగా మిరుమిట్లు, భూచక్రాలు, తారాజువ్వలు, టపాసులతో చుట్టుపక్కల వాతావరణం వెలుగు జిలుగులతో నిండిపోతుంది. అమావాస్య సందర్భంగా దీపాలను వెలిగించడం ఆనవాయితీ. దీపావళి వేడుకలో హారతులు, లక్ష్మీపూజలు, కేదారీశ్వరి నోములు వంటి సంప్రదాయాలు కొనసాగుతున్నాయి. కాగా, చిచ్చుబుడ్లు, భూచక్రాలు, విష్ణుచక్రాలు, కాకర ఒత్తులు, కొవ్వొత్తులు వాడడం శబ్ద, వాయు కాలుష్యానికి కారణం అవుతుంది. దీంతో ప్రజలకు ముప్పు ఏర్పడుతుంది. ఆటపాటలతో పాటు పిండి వంటలు, సంప్రదాయ దీపాల వెలుగులతో కుటుంబ సభ్యులు, బంధువులతో ఆనందంగా దీపావళిని జరుపుకోవాలని పర్యావరణ ప్రేమికులు సూచిస్తున్నారు. జిల్లా కేంద్రం, మండలాల్లో టపాసుల అమ్మకాలు జోరందుకున్నాయి. అలాగే బూడిద గుమ్మడి కాయల డిమాండ్ పెరిగింది. జిల్లా కేంద్రంలో వ్యాపారాలు జోరందుకున్నాయి. దీంతో ట్రాఫిక్ నియంత్రణకు పోలీసులు చర్యలు తీసుకుంటున్నారు. ప్రజలు మట్టితో తయారు చేసిన దీపంతలను కొనుగోలు చేస్తున్నారు.



బూడిద గుమ్మడికాయల విక్రయాలు



టపాసుల షాపు



మట్టి దీపంతల అమ్మకాలు